13 MAIN 01_Layout 2 13-10-2026 12:37 AM Page 1

RNI No: TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

Editor: Kota Satynarayana

సామాన్యునిచేతిలో అక్షరఅస్త్రం

హైదరాబాద్, మంగళవారం, 13 అక్టోబర్ 2026 పేజీలు 4, సంపుటి 1, సంచిక 156 తెలుగు వారి పత్రిక.. మీ కోసం!

దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పోరాటం



రాహుల్ గాంధీకి మద్దతుగా వీధుల్లోకి రావాలి

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా (న్యూస్ ప్రతినిధి)

దేశ ప్రజల భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఢిల్లీ రోడ్లపై ధర్నా చేస్తున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పోరాటానికి కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు దేశ ప్రజలందరు మద్దతు ఇవ్వాలని, దేశంలో ఓట్ చోరీ జరుగుతుందని, బిజేపీ ప్రజల హక్కులను కాలరాస్తోందని అరోపించారు. ఈ విషయంపై ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీకి మద్దతుగా సంగారెడ్డి జిల్లానుండి తమ పొరాటం కానసాగుతుందని జగ్గారెడ్డి వివరించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో రాహుల్ గాంధీకి మద్దతుగా జరిగిన భారీ ర్యాలీ నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అతిథి గృహం నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు రాహుల్ గాంధీ జిందాబాద్ అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు

జగ్గారెడ్డి మాట్లాడుతూ బిజేపీ దొంగ ఓట్లతో అధికారంలోకి వస్తోందని ఆరోపించారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ వీధుల్లోకి వచ్చి పోరాడుతున్నారని, ఆయనకు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు నిరసనల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తోందని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కనీసం పది మందికి వివరించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆగదని రాహుల్ గాంధీ ప్రకటించారని జగ్గారెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీకి మద్దతుగా సంగారెడ్డిలో నిరసనలు కానసాగుతాయని స్పష్టం చేశారు. "రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

శిక్షణ తరగతులను ప్రారంభం - జిల్లా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు చేయూత అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ లను సోమవారం సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట కేంద్రాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించిన అనంతరం ఉచిత కోచింగ్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల సాధన కోసం పోటీపడుతున్న అభ్యర్థులకు జనరల్ స్టడీస్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, కరెంట్ అఫైర్స్ తదితర అంశాల్లో నిపుణులచే శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు సమయపాలన పాటించి, క్రమం తప్పకుండా





శిక్షణకు హాజరువ్వాలని అన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదువుతూ లక్ష్యాన్ని సాధించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు చేయూతనందించి, పోలీసు ఉద్యోగాల సాధనలో సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు పట్టుదలతో శ్రమించి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీస్, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఆర్డీఓ రాజన్న, మున్సిపాల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

ఎల్ నినో ప్రభావం వల్ల నీటి సంరక్షణ చేసుకోవాలి

ఆరుతడి పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ : ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదైన నేపథ్యంలో జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. యాసంగి 2026--27 సీజన్‌లో అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల లభ్యత, విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం, యాసంగి పంటల ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, నీటి వినియోగం, విద్యుత్ సరఫరా, పశుగ్రాసం, తాగునీటి సంరక్షణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్, వివిధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రైతులు నీటి లభ్యత ఆధారంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టి కృషితో సమర్థవంతంగా ఎదుర్కోవాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పంటల ఎంపిక, సాగు పద్ధతులపై అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని, నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల, నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వర్, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వసంతకుమారి, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, డీఆర్‌డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులున్నాయా..?

పంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నారా..?

పరిశ్రమల ఏర్పాటుపై సందేహాలు

గుంత పల్లి శివారులో మోనిన్ ఇండియా

తోగార్ పల్లిశివారులో నిర్మాణ దశలో కేజేఎస్ పరిశ్రమ

అనుమతులు, పన్నుల చెల్లింపులు, స్థానిక యువతకు ఉద్యోగాలపై స్పష్టత ఏది..?



కొండాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలో పరిశ్రమల ఏర్పాటు, అనుమతులు, గ్రామ పంచాయతీలకు పన్నుల చెల్లింపుల అంశాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. గుంతపల్లి రెవెన్యూ శివారులోని మోనిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ఉత్పత్తి కొనసాగుతుండగా, తోగార్ పల్లి శివారులో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ద్వారా కేజేఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఆయా పరిశ్రమలకు అవసరమైన అనుమతులు పూర్తయ్యాయా? సంబంధిత గ్రామ పంచాయతీలకు పరిశ్రమల వివరాలు సమర్పించారా.? పన్నులు చెల్లిస్తున్నారా.? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

అనుమతులు ప్రక్రియ పూర్తయిందా.?

పరిశ్రమల ఏర్పాటుకు వర్తించే నిబంధనల ప్రకారం సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందాలి. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టుల అనుమతి విధానం (టీఎస్-ఐపాస్) ద్వారా వర్తించే అనుమతుల ప్రక్రియను పూర్తి చేయడంతోపాటు, పరిశ్రమ స్వభావాన్ని బట్టి కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ, భవన నిర్మాణం, కార్మిక భద్రత తదితర అంశాలకు సంబంధించిన అనుమతులు అవసరమవుతాయి. పరిశ్రమ ఉన్న ప్రాంతానికి వర్తించే గ్రామ పంచాయతీ నిబంధనలను పాటించాలి. గుంతపల్లి శివారులో ఉత్పత్తి కొనసాగిస్తున్న మోనిన్ ఇండియా పరిశ్రమకు, తోగర్పల్లి శివారులో నిర్మాణంలో ఉన్న కేజేఎస్ ఇండియా పరిశ్రమకు సంబంధించిన అనుమతుల స్థితిపై అధికారిక సమాచారం వెల్లడికావాల్సి ఉంది. అనుమతులు మంజూర య్యాయా..? నిర్మాణం, ఉత్పత్తి ప్రారంభించే దుకు అవసరమైన ప్రక్రియ పూర్తయ్యిందా? అనే విషయాలను సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

పంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నారా..?

గ్రామ పంచాయతీ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పుడు వాటికి వర్తించే పన్నులు, రుసుం, ఇతర స్థానిక చెల్లింపులపై స్పష్టత ఉండాలి. పరిశ్రమకు సంబంధించిన అనుమతి పత్రాలు, వర్తించే ధ్రువీకరణ పత్రాల ప్రతులు గ్రామ పంచాయతీ వద్ద ఉన్నాయా..? పరిశ్రమ నిర్మాణం పూర్తయిన తేదీ, ఉత్పత్తి ప్రారంభమైన తేదీ ఏమిటి? పంచాయతీకి చెల్లించాల్సిన పన్నులు ఏమైనా ఉంటే వాటిని చెల్లిస్తున్నారా..? అనే వివరాలు పరిశీలించాల్సి ఉంది. ముఖ్యంగా ఉత్పత్తి ప్రారంభించిన పరిశ్రమ నుంచి గ్రామ పంచాయతీకి వర్తించే పన్నులు, ఇతర ఆదాయాలు అందుతున్నాయా..? పరిశ్రమ నిర్మాణ దశలో ఉన్నప్పుడు వర్తించే చెల్లింపులు ఏవి? ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత అదనంగా ఏమైనా పన్నులు వర్తిస్తాయా..? అనే అంశాలపై సంబంధిత పంచాయతీ అధికారులు రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి.

పరిశ్రమలతో స్థానిక యువతకు ఉద్యోగాలు ఎన్ని?

మండల పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యువత ఆశిస్తోంది. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు? నైపుణ్య శిక్షణ పొందిన వారికి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి? ఉద్యోగ నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇస్తున్నారా? అనే వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. పరిశ్రమల ఏర్పాటు వల్ల గ్రామాలకు కలిగే ప్రయోజనాలు, పంచాయతీలకు సమకూరే ఆదాయం, స్థానికులకు లభించే ఉపాధి అవకాశాలపై సంబంధిత సంస్థలు స్పష్టమైన వివరాలు వెల్లడించాలని ప్రజలు ఆశిస్తున్నారు.

అధికారుల పరిశీలనతోనే స్పష్టత

మోనిన్ ఇండియా, కేజేఎస్ ఇండియా పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు, నిర్మాణం--ఉత్పత్తి ప్రారంభ తేదీలు, పంచాయతీ పన్నుల చెల్లింపులు, స్థానిక ఉద్యోగాల వివరాలపై సంబంధిత శాఖలు, గ్రామ పంచాయతీలు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. అధికారిక రికార్డుల ఆధారంగా వివరాలు వెలుగులోకి వస్తే పరిశ్రమల నిర్వహణపై ఉన్న సందేహాలకు స్పష్టత రావడంతోపాటు, గ్రామాల అభివృద్ధికి వాటి ద్వారా కలుగుతున్న ప్రయోజనాలు ప్రజలకు తెలియాలి..?



సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్

సంగారెడ్డి మండల కేంద్రమైన ఇస్మాయిల్‌ఖాన్‌పేట (ఈశ్వరపురం)లోని సప్తప్రాకారాయుత శ్రీ దుర్గాభవానీమాత ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు (దేవి నవరాత్రులు) వైభవంగా ప్రారంభమయ్యాయి. రెండవ రోజు రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలు ఘోషిస్తూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రార్థనలు చేశారు. ఈ ఆలయం సప్త ప్రాకారాలతో ప్రసిద్ధి చెందింది. ఇక్కడి దుర్గాభవానీమాత విగ్రహం ఒకే రాతితో చేసినది, సుమారు 15 అడుగుల ఎత్తు ఉండి ప్రపంచంలోని అతిపెద్ద దుర్గామాత విగ్రహాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఆలయం శృంగేరి జగద్గురు మహాసంస్థానం (దక్షిణామ్నాయ శారదా పీఠం) ఆధీనంలో ఉంది. ప్రతి సంవత్సరం శరన్నవరాత్రులు, వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతాయి. భక్తులకు అన్నప్రసాదం వంటి ఏర్పాట్లు కూడా చేస్తారు.నవరాత్రుల్లో ప్రతి రోజు అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిస్తారు.

రైతులు ఇబ్బందులు పడుతుంటే సీఎం, మంత్రులు ఢిల్లీ చక్కర్లు

లిక్కర్ కంపెనీలకు నీటి సరఫరా....

సాగుకు నీరు నిర్లక్ష్యం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ : రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే వాటిని పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఢిల్లీ పర్యటనలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ రైతుల కష్టాల కంటే ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యమయ్యాయని మండిపడ్డారు. రాష్ట్రంలో తాగునీరు, సాగునీటి సమస్యలపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు నీటి కోసం ఇబ్బందులు పడుతుంటే బీర్, లిక్కర్ కంపెనీలకు నీటిని సరఫరా చేయడంపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ రైతులకు సాగునీరు అందించడంలో కనిపించడం లేదని చింతా ప్రభాకర్ విమర్శించారు. సింగూరు ప్రాజెక్టులోని నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాల్సి ఉండగా, లిక్కర్ కంపెనీలకు నీటి సరఫరా విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఆరోపించారు. లిక్కర్ కంపెనీలకు నీటి కొరత రాకూడదని అబ్కారీ మంత్రి చెబుతున్నారని, మరి రైతులకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత



ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు రైతు వేదికల వద్దకు రావాలని అధికారుల ద్వారా ఉదయం ఫోన్ చేసి సమాచారం అందించి, చివరి నిమిషంలో ఆ కార్యక్రమాన్ని రద్దు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిపారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత కావాలని, రైతులను నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.